క్లుప్తంగా

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

గరిడేపల్లి : ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని గరిడేపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పి.సత్యనారాయణరెడ్డి బుధవారం తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన వారు ఒకే ఏడాదిలో ఇంటర్ పూర్తి చేసే అవకాశాన్ని ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తుందని, అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9440524718, 6304949238ని సంప్రదించవచ్చన్నారు.

ఎంపీఓకు సన్మానం



ఎంపీఓ ఇబ్రహీంను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరు : చిలుకూరు మండల నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన ఇబ్రహీంకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ ఇబ్రహీంలను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, బీఆర్ఎస్ నాయకులు షేక్ పాషా, మాదవరపు శ్రీను, అమరగాని లింగరాజు, వీరబాబు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థినిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : మండలంలోని సోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన నందిపాటి హర్షితకు రూ.5 వేలు, కారింగుల సౌజన్యకు రూ. 2 వేల ప్రోత్సాహక బహుమతులను పాఠశాల 1997- 98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం అందజేశారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదానాయక్, ఎస్ఎంసీ చైర్మన్ సుజాత, నాయకులు నగేష్, సుందరయ్య, రాజీ, అజయ్, పూర్వ విద్యార్థులు రవి, అజయ్, బాజీ, మోయిజ్, సోమయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ నాయకులు

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు శ్రీనివాసాచారి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం మండల మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కె.రమేష్, ప్రధాన కార్యదర్శి కె.ఉపేందర్, నాయకులు నవీన్, సైదులు, వీఎల్ఎన్.గౌడ్, నాగేశ్వరరావు, మాధవరావు, జాన్, పాషా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు



వెంకటేశ్వరరావు

కోదాడ : తెలంగాణ తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోదాడకు చెందిన కొల్లు వెంకటేశ్వరరావును నియమిస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన పోరాటం చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హనుమంతరావు



హనుమంతరావు

కోదాడరూరల్ : టీడీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని కాపుగల్లుకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం హనుమంతరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టులో రైతాంగ సమస్యలపై తనవంతుగా పోరాటం చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్‌లతో పాటు స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- పంట పొలాల్లో వేలాడుతున్న వైర్లు
- కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో విద్యుత్ సమస్య
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మేళ్లచెరువు : మండలంలోని కందిబండ, హేమ్లాతండాలతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా పంట పొలాల్లో తీగలు తక్కువ ఎత్తులో ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఏర్పాటు చేశారు. పైగా వాటి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. దీంతో పశువులు, ప్రజలు విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పై సమస్యలపై అనేకమార్లు విద్యుత్ సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో విద్యుత్ తీగలకు పిచ్చిచెట్లు, తీగలు చుట్టుకొని ప్రమాదకరంగా మారాయి. పంట పొలాల్లో సైతం ఇదే పరిస్థితి. దీంతో తరచూ తీగలు తెగిపోతూ విద్యుత్ సరఫరాకు



కందిబండ శివారులోని పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు

అంతరాయం ఏర్పడుతోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నత్తనడకన వైర్ల మార్పిడి పనులు..

అదేవిధంగా హేమ్లాతండా, కప్పలకుంటతండా గ్రామ పంచాయతీల పరిధిలో విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దీంతో ఈ గ్రామ పంచాయతీల పరిధిలోని ఎనిమిది తండాలకు కరెంటు సరఫరా నిలిచిపోవడం పరిపాటిగా మారింది. చిన్నపాటి గాలిదుమారం, వాన జల్లు వచ్చినా విద్యుత్ నిలిచిపోయి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తండాలవాసులు అంటున్నారు. సిబ్బంది కాలం చెల్లిన తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో అధిక లోడ్‌తో గంటల తరబడి విద్యుత్ సమస్య తలెత్తుతోందని చెబుతున్నారు. 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తీగలు తుప్పుపట్టి మరమ్మతులకు గురవుతున్నాయని, నూతన వైర్లు అమర్చే పనులు జరుగుతున్నప్పటికీ నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కంచె ఏర్పాటు చేయాలి

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె లేకపోవడంతో పశువులు తీగలకు తగిలి మృతి చెందుతున్నాయి. అధికారులు స్పందించి తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలి.

– ధారావత్ శ్రీను నాయక్, హేమ్లాతండా

తీగల ఎత్తు పెంచాలి

నా పొలంలో ఉన్న విద్యుత్ తీగలను మార్చి ఎత్తు పెంచాలని సంబంధిత సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోవడంలేదు. దీంతో ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయించుకుంటే ప్రమాదాలు జరుగుతున్నాయి.

– గుండా కోటిరెడ్డి, కందిబండ

సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి



నూతన కమిటీ సభ్యులతో నాయకులు

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో ఈ నెల చివరి వారంలో జరిగే మాదిగ విశ్వరూప మహాసభ విజయవంతానికి గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి రాజుమాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని రెడ్లకుంటలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొలంపల్లి అశోక్, ఉపాధ్యక్షులుగా లింగారావు, హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, ఎంస్పీ అధ్యక్షుడిగా పెరుమళ్ల విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా అన్నెపాక అఖిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమపంగు అశోక్, నరేష్ తదితరులు ఉన్నారు.

వజినేపల్లి సర్పంచ్‌గా కందుకూరి రాజ్యం



రాజ్యంకు సర్పంచ్ నియామక ఉత్తర్వులు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం వజినేపల్లి ఉప సర్పంచ్ కందుకూరి రాజ్యం బుధవారం నూతన సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సర్పంచ్ బాలభాస్కర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అధికారుల ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ రాజ్యం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు వెంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

చిలుకూరు : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు సీతారాంపురం, నారాయణపురం గ్రామాల్లో మన ఊరు – మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరవేరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో మాట్లాడుతున్న పందిరి నాగిరెడ్డి

రాగిజావ పంపిణీ



యాతవాకిళ్లలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు

మఠంపల్లి : పోషకాహార లోపం నివారణకు ప్రభుత్వం పాఠశాలల్లోని విద్యార్థులకు రాగిజావ అందజేస్తుందని సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు అన్నారు. బుధవారం మండలంలోని యాతవాకిళ్లలో గల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రాగిజావ పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. కాగా గ్రామానికి చెందిన బుడిగె దేవా విద్యార్థులకు గ్లాసులు బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సత్యనారాయణ, హెచ్ఎం వెంకటరాం, రాజేంద్రప్రసాద్, వార్డుసభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



నేరేడుచర్లలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కొండపల్లి ఆంజనేయులు

నేరేడుచర్ల : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కొండపల్లి ఆంజనేయులు అన్నారు. బుధవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17వ తేదీన సూర్యాపేటలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ మహాసభకు మాదిగలు వేలాదిగా తరలి రావాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యడవల్లి చంద్రయ్య, ఇంజమూరి శ్రీను, విజయ్, రామకృష్ణ, సైదులు, రాజు, సైదులు ఉన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

కోదాడ : నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేద్దామని ఆ పార్టీ నాయకురాలు నూకల పద్మావతి అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన సాతులూరి హనుమంతరావును బుధవారం కోదాడలో జరిగిన పార్టీ కార్యక్రమంలో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కిరాజు యశ్వంత్, ఓరుగంటి పురుషోత్తం, గోదేశి లక్ష్మణ్, దుగ్గి వెంకటేష్, మునగాల నరేష్, పోల నరేష్, మహేశ్వరి, పిడతల శంకర్, భాగ్యలక్ష్మి, కళ్యాణ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



హనుమంతరావును సన్మానిస్తున్న నూకల పద్మావతి, నాయకులు

19న వ్యవసాయ మేళా

మునగాల : మండలంలోని ఆకుపాముల శివారులో గల అగ్రినెస్ట్ సంస్థ కార్యాలయంలో ఈనెల 19న నిర్వహించే వ్యవసాయ మేళాను జయప్రదం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపకుడు తన్నీరు సురేష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంలో కొత్త ఆవిష్కరణలను తీసుకురావడం కోసం ఈ వ్యవసాయ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ ప్రదర్శనలు, సాగులో మెళకువలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

డాక్టర్ దేవదాస్‌కు నివాళి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన పేదల డాక్టర్ దేవదాస్ విజయవాడలో మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహాన్ని పట్టణానికి చెందిన పలువురు సీపీఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎన్.పాండు, పి.వెంకటరెడ్డి, డి.బ్రహ్మం, శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : సీపీఎస్ విధాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని యూటీఎఫ్ మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు లక్ష్మీకాంత్, గోవింద్, శ్రీను, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

17,18 తేదీల్లో పీడీఎస్‌యూ రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్

దురాజ్‌పల్లి : ఆగస్టు 17, 18 తేదీల్లో హైదరాబాద్‌లోని మార్క్స్‌భవన్‌లో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, రహీం, గోపి, ఈశ్వర్, శ్రీనివాస్, శివ, సంతోష్, మల్లేష్, నాగరాజు, లోకేష్, సాయి, చరణ్, కార్తీక్, సంతోష్, సంపత్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై సమీక్ష



కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ

చిలుకూరు : గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీఓ ఈదయ్య సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, సిబ్బందికి సంక్షేమ పథకాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఇబ్రహీం, ఏపీఓ నిర్మల, ఈసీ మాధవి, టీఏలు స్రవంతి, గిరిప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు



చెన్నకేశ్వాపురంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పగులగొట్టిన మద్యం సీసాలు



పాఠశాల ఆవరణలో జూదరులు పడేసిన పేకలు

నడిగూడెం : మండల పరిధిలోని చెన్నకేశ్వాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. గత కొద్ది రోజులుగా ఈ పాఠశాలలో గ్రామానికి చెందిన పలువురు ఆకతాయిలు చీకటి పడితే మద్యం సేవించడం, పేకాట ఆడడం, బీడీలు, సిగరెట్‌లు సేవిచండం చేస్తున్నారు. అనంతరం ఖాళీ మద్యం సీసాలు, పేకలు, బీడీలు, సిగరెట్‌లు పాఠశాల ఆవరణలోనే వేస్తున్నారు. అలాగే మద్యం సీసాలను పగులగొడుతున్నారు. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారింది. పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న జగదీశ్ కాళ్లకు బుధవారం పగులగొట్టిన మద్యం సీసా ముక్కలు గుచ్చుకోవడంతో కాళ్లకు తీవ్ర గాయమైంది. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో ఆకతాయిలు తిరగకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్యాంప్ పరిశీలన

తిరుమలగిరి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి పరిధిలో నిర్వహిస్తున్న లెప్రసీ కేసుల డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సీడీసీ) కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ మల్లెల వందన, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, డిప్యూటీ డీపీఎంఓలు థామస్, సురేష్, ప్రసాద్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అనంతగిరి, నడిగూడెం మండలాలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సబ్బండ వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటి వెంకటేశ్వరరావు, పాలడుగు ప్రసాద్, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, సైదులుగౌడ్, కొండలు, కాసాని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న నారుమళ్ల పరిశీలన



హుజూర్‌నగర్‌రూరల్ : నారు మడిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. మండల పరిధిలోని అమరవరంలో ఎండిపోతున్న నారుమళ్లు, పంట పొలాలను ఆ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో బోరు, బావులు కింద వేసిన వరినాట్లు నీరు లేక ఎండిపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు షేక్ సైదా, కదిర సత్యనారాయణ, సైదిరెడ్డి, సైదానాయక్, సైదులు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు విడుదల చేయాలి

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీటిని విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సిజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఆయకట్టులో ప్రస్తుతం బోర్లు, బావుల కింద నాట్లు పూర్తయి నెల రోజులు అవుతోందని, సాగర్ నీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నీటిని విడుదల చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, పందిరి నాగయ్య, మామిడి శ్రీనివాస్, వెంకన్న, ఆంజనేయులు, తిరుతయ్య తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ పచ్చిపాల పరమేష్

నేరేడుచర్ల : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్ఐ పచ్చిపాల పరమేష్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పందన జూనియర్ కళాశాల, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైబర్ నేరాలపై జరిగిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలన్నారు. అనంతరం పోలీస్ కళా బృందం వారు షీటీమ్స్, మహిళల రక్షణ, 100 డయల్, సోషల్ మీడియా, ఓటీపీ, భరోసా సెంటర్లు, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్ ఫోన్ అనార్థాల గురించి ఆటాపాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూర్యాపేట షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ జాఫర్, భరోసా సెంటర్ అధికారిని మౌనిక, కిరణ్మయి, కానిస్టేబుల్ రవీందర్, ప్రిన్సిపాళ్లు కౌణతం సీతారాంరెడ్డి, రవి, ప్రవీణ్‌రెడ్డి, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ, నాగార్జున ఉన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని రెడ్లకుంటలో మెగా ప్రకృతి వనంకు వెళ్లే రోడ్డుపై రూ.4 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించ తలపెట్టిన కల్వర్టు నిర్మాణ పనులకు బుధవారం ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విడతల వారిగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్ సాధినేని లీలాఅప్పారావు, పీఆర్ ఏఈ రాము ఉన్నారు.

అన్నదానం



అనాథ ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న దాతలు

మునగాల : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని ముకుందాపురం గ్రామ పరిధిలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో వృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, మునగాల, కోదాడ మండలాల పార్టీ అధ్యక్షులు భద్రంరాజు కృష్ణప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాదరి పుల్లారావు, రామకృష్ణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ జ్యోతి, సరస్వతి పాల్గొన్నారు.

వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో..



నేరేడుచర్లలో అన్నదానం చేస్తున్న వాసవి, వనిత క్లబ్‌ల సభ్యులు

నేరేడుచర్ల : శ్రావణ మాస అమావాస్య సందర్భంగా బుధవారం నేరేడుచర్లలో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని ఆయా క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత ప్రారంభించారు. కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్‌ల ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వర్‌రావు, పొలిశెట్టి సంధ్య, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌రావు, నటరాజ్, గోపాలకృష్ణ, కోటేశ్వర్‌రావు, హరిబాబు, పరమేశం, సురేష్, వాసు, సత్యం, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మంత్రి చేసిన అభివృద్ధి శూన్యం



19వ వార్డులో యూత్ డిక్లరేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పటేల్ రమేష్‌రెడ్డి, తదితరులు

భానుపురి : సూర్యాపేట జిల్లాలో మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 19వ వార్డులో నిర్వహించిన గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని అన్నారు. గల్లీకో బెల్టుషాపు పెట్టి ప్రజలను మద్యానికి బానిసలుగా మార్చుతున్నారని విమర్శించారు. ఇంటికో గోడ గడియారాన్ని పంపిణీ చేసిన మంత్రి జగదీష్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌గౌడ్, వాసంశెట్టి వెంకన్న, తండు వెంకన్న, తండు రమేష్, యర్రంశెట్టి హరి, ఉప్పుల మధు, పెద్దిరెడ్డి రాజా, నేరేళ్ల మధు, స్వామినాయుడు, ఫరూక్, వల్దాసు దేవేందర్, ఉపేందర్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని బుధవారం సూర్యాపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు బీజేపీ నాయకులతో కలిసి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యాక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, పట్టణ అధ్యక్షుడు ఎండీ అబీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ, జిల్లా నాయకుడు దాసరి వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.